ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు రోజుల ఒడిస్సా రాష్ట్ర పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం భువనేశ్వర్ చేరుకున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.
2. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన పురోభివృద్ధిని ప్రపంచ దేశాలు గుర్తించాయని కేరళ పర్యటనలో ఉన్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు.
3. పార్లమెంట్ బడ్జెట్ సెక్షన్ ఈనెల 22 నుంచి ప్రారంభమై ఆగస్టు 12 వరకు కొనసాగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రి జీజు ఒక సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించారు.
4. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అవుతున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన, విద్యుత్ బకాయిలు, తదితర అంశాలపై ఇరు రాష్ట్రాల ప్రతినిధులు చర్చిస్తారు.
5. చైనా షాడోంగ్ ప్రావిన్స్ హీజ్ నగరాన్ని అతలాకుతలం చేసిన టోర్నాడో తూఫాను 82 ప్రాణాలను బలి తీసుకుంది.

**PREZ ODISHA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు రోజుల ఒడిస్సా రాష్ట్ర పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం భువనేశ్వర్ చేరుకున్నారు. స్వరాష్ట్రంలో రాష్ట్రపతికి ఒడిస్సా గవర్నర్ రఘువబర్దాస్ , ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ , ఇతర ఉన్నతాధికారులు బిజు పట్నాయక్

అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. రేపు పవిత్ర నగరం పూరిలో ప్రారంభమయ్యే ప్రపంచ ప్రఖ్యాత జగన్నాథ రథయాత్రలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈరోజు రాష్ట్రపతి భువనేశ్వర్ లో జరిగే ఉత్కల్మణి పండిత్ గోపబంధు దాస్ 96వ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోమవారం నాడు చారిత్రక ఉదయగిరి ఖండగిరి గుహల ను సందర్శించి ఉత్కల్ సాంస్కృతిక విశ్వవిద్యాలయం బిభూతి కానుంగో కళాశాల విద్యార్థులతో ముచ్చటిస్తారు. అదే రోజు భువనేశ్వర్ కి సమీపంలోని హరిదామదా గ్రామంలో బ్రహ్మకుమారిస్ ధార్మిక సంస్థ కు చెందిన ఆరామ కేంద్రాన్ని ముర్ము ప్రారంభిస్తారు. పర్యటన ఆఖరు రోజు న్యూఢిల్లీకి బయలుదేరే ముందు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ , నైసర్ 13వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు . రాష్ట్రపతి ప ర్యటన నిమిత్తం ఒడిశాలో ప టిష్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**NSD**
**DAY VP KERALA**

యువతే దేశ భవిష్యత్తు అని వారి ఉత్సాహము నిబద్ధతలే దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించే శక్తులని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. యువత పురోభివృద్ధికి దేశంలో చక్కని వాతావరణం నెలకొందని తమ తమ ఆసక్తులను , నైపుణ్యాలను బట్టి దేశాభివృద్ధిలో వారు పాలుపంచుకోవచ్చని అన్నారు . కేరళ తిరువనంతపురం లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ 12వ స్నాతకో త్సవ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి పాల్గొని ప్రసంగించారు. స్నాతకో త్సవంలో భాగంగా అత్యధిక స్కోర్లు సాధించిన విద్యార్థులకు ఆయన బంగారు పతకాలను ప్రదానం చేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన పురోభివృద్ధిని ప్రపంచ దేశాలు గుర్తించాయని , గత సంవత్సరంలో మన అంతరిక్ష రంగం సాధించిన విజయాలు ప్రశంసార్హమని అన్నారు. కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ , ఐఎస్టి డైరెక్టర్ డాక్టర్ ఉన్ని కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల కేరళ పర్యటనలో భాగంగా ధన్కడ్ తిరువనంతపురం చేరుకో గా ఆయనకు గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ,

ముఖ్యమంత్రి పినరాయి విజయన్, ఇతర ఉన్నత అధికారులు స్వాగతం పలికారు.
ఉపరాష్ట్రపతి తిరిగి రేపు న్యూఢిల్లీ చేరుకుంటారు.

**NSD**
**PARLIAMENT BUDGET SESSION**

పార్లమెంట్ బడ్జెట్ సెక్షన్ ఈనెల 22 నుంచి ప్రారంభమై ఆగస్టు 12 వరకు కొనసాగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు ఒక సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించారు. 2024-25 సంవత్సర కేంద్ర బడ్జెట్ను 23 జూలైన లోక్సభలో ప్రవేశపెడతామని మంత్రి చెప్పారు. భారత ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బడ్జెట్ సెషన్ నిమిత్తం పార్లమెంట్ ఇరు సభలను సమావేశపరుస్తున్నారని రిజిజు పేర్కొన్నారు.

**NSD**
**PM UK STARMER**

యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రిగా ఎన్నికైన సందర్భంగా కెయిర్ స్టార్మర్ తో టెలిఫోన్ సంభాషణ జరిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్టార్మర్ కు అభినందనలు తెలియజేశారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత దృఢతరం చేసేందుకు ఇరుపక్షాలు కట్టుబడి ఉన్నాయని, భారత్ - యూకే ఆర్థిక సంబంధాలు మరింత అభివృద్ధి చెంది ఇరుదేశాల ప్రజలకే కాక ప్రపంచానికి సైతం లాభాన్ని చేకూర్చగలవన్న ఆశాభావాన్ని మోదీ సోషల్ మీడియా పోస్ట్ లో వెల్లడించారు.

**NSD**
**JAI SHANKAR UK FS**

మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ ఈరోజు బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామితో ముచ్చటించారు. ఒక సోషల్ మీడియా పోస్ట్ లో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించాలని ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయని తెలిపారు.

డేవిడ్ లామి తో నేరుగా సమావేశమయ్యేందుకు తాము ఎదురుచూస్తున్నట్లు జయశంకర్ చెప్పారు.

**NSD**

**PM IRAN PREZ ELECT**

ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మసూద్ పెజెస్కియాన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మో దీ అభినందనలు తెలియజేశారు . భారత్ - ఇరాన్ దేశాల చిరకాల మైత్రి బంధాన్ని మరింత పటిష్టపరిచేందుకు పెజెస్కియాన్ తో కలిసి పని చేసేందుకు తాము ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు మోదీ సోషల్ మీడియా పోస్ట్ లో వెల్లడించారు.

**NSD**

**CMs MEETING:**

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక సమావేశం ఈ సాయంత్రం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో ప్రారంభమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న సమావేశంలో రెండు రాష్ట్రాల కు చెందిన వివిధ శాఖల మంత్రులు , అధికారులు కూడా పాల్గొంటున్నారు. దశాబ్ది కాలం నుండి రాష్ట్ర విభజన సందర్భంలో ఉన్న పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన, ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యుత్ బిల్లుల బకాయిలు, ఉద్యోగులను వారి సొంత రాష్ట్రాలకు బదిలీ చేయడం వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు.

MSL

**RAHUL GUJ**

కాంగ్రెస్ సీనియర్ నేత , లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈరోజు గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో కాంగ్రెస్ వర్కర్స్ తో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ... వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ బిజెపిని ఓడించగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఒకరోజు గుజరాత్ పర్యటన సందర్భంగా ఆయన రా జ్ కోట్ గేమ్స్ జోన్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు.

**NSD**
**J&K - KASHMIR**

దక్షిణ కాశ్మీర్ కూల్గాం జిల్లా మోటర్ గ్రామ్ గ్రామంలో ఈ మధ్యాహ్నం ఉగ్రవాదులకు , భద్రతా దళాలకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఆ ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికిని గురించి సమాచారం అందుకున్న పోలీసు సైన్యం సిఆర్పిఎఫ్ ల సంయుక్త భద్రత దళం సోదాలు ప్రారంభించింది. ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించడంతో దాడులు సైతం దీటుగా జవాబు చెప్పాయి. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారం పోరు కొనసాగుతోంది.

**NSD**

**HEALTH MINISTRY NEET**

నీట్ యూజీ కౌన్సిలింగ్ వాయిదా పడ్డాయని మీడియాలో వెలువడుతున్న వార్తలు నిరాధారమైనవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కౌన్సిలింగ్ తేదీలు ఇంకా ఖరారు కాలేదని తెలియజేసింది.

**NSD**

**CHINA TORNADO**

చైనా షాడోంగ్ ప్రావిన్స్ హీజ్ నగరాన్ని అతలాకుతలం చేసిన టోర్నాడో తూఫాను 82 ప్రాణాలను బలి తీసుకుంది. అటు డాంగ్ మింగ్ కౌంటి , యువాన్ చెంగ్ కౌంటీ లను కూడా

టోర్నాడో తాకిందని స్థానిక అధికారులు తెలియజేశారు. తీవ్రమైన వేగంతో వీచే సుడిగాలి టోర్నాడో వల్ల 2,820 ఇల్లు నేలమట్టమయ్యాయి . 4 వేల 60 హెక్టార్ల లోని పంట నాశనం జరిగింది. 48 విద్యుత్ లైన్లు ధ్వంసమ య్యాయి. నష్టం ఎంత మేరా జరిగిందో తెలుసుకునేందుకు ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశామని, రోడ్డు రవాణా వ్యవస్థని పునరుద్దరించే పనులు ప్రారంభమయ్యాయి అధికారులు చెప్పారు.

**NSD**
**CRICKET**

జింబాబ్వే హరారేలో భారత్ , జింబాబ్వే జట్ల మధ్య జరుగుతున్న తొలి టీ 20 క్రికెట్ మ్యాచ్ లో భారత్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. 5 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఈరోజు జరుగుతున్న మ్యాచ్ లో బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వే భారత్ కు 116 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేషించింది. భారత సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు టి20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయిన అనంతరం జరుగుతున్న తొలి అంతర్జాతీయ సిరీస్ ఇది.

**NSD**
**REV. BADMINTON - CANADA OPEN**

భారత కాలమాను ప్రకారం ఈరోజు రాత్రి 10 గంటల 10 నిమిషాలకు ప్రారంభమయ్యే కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ మ్యాచ్లో మన షట్లర్ ప్రియాంషు రజావత్ ఫ్రాన్స్ కు చెందిన అలెక్స్ లేనియర్ తో తలపడతారు. క్వార్ట ర్ ఫై నల్స్ లో రజావత్ ప్రపంచ నాల్గవ నంబర్ ఆటగాడు ఆం డర్స్ అ న్టోన్ సెన్ పై సంచలన విజయం సాధించి సెమీఫైనల్స్ లోకి దూసుకువెళ్లారు. డెన్మార్క్ు చెందిన అ న్టోన్ సెన్ పై రజావత్ 21-11, 17-21, 21-19 పాయింట్లు ఆధిక్యాన్ని సాధించారు.

**NSD**

**DEMAT JUNE RECORD**

భారతీయ స్టాక్ మార్కెట్లు పెరుగుదల నమోదు చేస్తూ రికార్డు స్థాయికి చేరుకుంటూ ఉండడంతో జూన్ మాసంలో 42 లక్షలకు పైగా కొత్త డి మా ట్ అకౌంట్లు ప్రారంభించబడ్డాయి. కేంద్ర డిపాజిటరీ సర్వీస్, జాతీయ సెక్యూరిటీ డిపాజిటరీల నుండి అందిన సమాచారం మేరకు , ఒక్క జూన్ నెలలోనే రికార్డు సంఖ్యలో 42.4 లక్షలకు పైగా డి మా ట్ అకౌంట్ ప్రారంభించబడ్డాయని దాంతో మొత్తం దేశంలోని డి మాట్ అకౌంట్ల సంఖ్య 16 కోట్లకు చేరినట్లు అధికారులు చెప్పారు.

**NSD**

**ANDHRA SAMPOORNATA ABHIYAN**

కేంద్ర ప్రభుత్వం గత జనవరిలో ప్రవేశపెట్టిన ఆకాంక్షిత జిల్లాలు , ఆకాంక్షిత బ్లాకుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా, చిప్పగిరి మండలంలో సంపూర్ణత అభయాన్ గురించిన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం దేశంలో 500 వెనుకబడిన మండలాల్లో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఆంధ్రప్రదేశ్ లో 15 మండలాలను ఇందుకు ఎంపిక చేశా మని నీతి అయోగ్ అధికారి శృతి సబర్వాల్ వెల్లడించారు.

**NSD**

**ANKIT :: KAVITA EP-I 06.07.2024**

**EVE. PREZ - ODISHA**

President Droupadi Murmu arrived at Bhubaneswar this evening on a four-day visit to Odisha from today. The President was welcomed by Odisha Governor Raghubar Das, Chief Minister Mohan Charan Majhi and other dignitaries at the Biju Patnaik International Airport. The President is visiting her home state to witness the world-famous Rath Yatra of Lord Jaganath, Lord Balabhadra, Devi Subhadra and Lord Sudarshan to be held tomorrow at the holy coastal town of Puri. President Murmu will grace the 96th Death Anniversary of Utkalmani Pandit Gopabandhu Das at Bhubaneswar today. She is scheduled to visit the historic Udayagiri and